తిరుపతి ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా పిసి రాయులు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి విమానాశ్రయ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా పిసి రాయలును నియమిస్తూ శుక్రవారం కేంద్ర పౌర విమానాయా శాఖ మంత్రి జ్యోతి రాధిత్య ఎం సింధియా.ఉత్తర్వులు జారీ చేశారు. కస్తూరిబా ట్రస్ట్ చైర్మన్ గా వ్యవహరిస్తున్న పిసీ రాయిలు తిరుపతి విమానాశ్రయ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సి రాయలు మాట్లాడుతూ ఈ పదవి తనకు ఇచ్చినందుకు కేంద్ర విమానాశ్రయ శాఖ మంత్రి జ్యోతి రాధిత్య ఎం సిందియా ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి విమానాశ్రయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

నేడు, రేపు.. ప్రజా సమస్యలపై 'భేరి'

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సభలు

అన్నమయ్య జిల్లా నుంచి చిత్తూరు జిల్లా పలమనేరు శివారుల్లోకి యాత్ర ప్రవేశించనుంది. అక్కడనుంచి ఉదయం 11 గంటలకు బంగారుపాళ్యం, 12 గంటలకు చిత్తూరుల్లో బహిరంగసభలు ఉంటాయి. చిత్తూరు నుంచి తిరుపతి జిల్లా పాకాలలో ప్రవేశించే బస్సు యాత్రకు సిపిఎం తిరుపతి జిల్లా కమిటీ స్వాగతం పలకనుంది. అక్కడనుంచి చంద్రగిరి మీదుగా సాయంత్రం 4 గంటలకు తిరుచానూరులో సభ ఉంటుందని, 5 గంటలకు తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆదివారం రేణిగుంట, శ్రీకాళహస్తిల్లో సభలు జరగనున్నాయి.

రాష్ట్ర జాతా ప్రధాన నాయకత్వం వీరే...

కేంద్రకమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ నాయకత్వం వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, రాష్ట్ర నాయకులు వి.క్రిష్ణయ్య, ఉమామహేశ్వరరావు, రాంభూపాల్, భాస్కరయ్య, దయా రమాదేవి, శివనాగరాణి ఉంటారు. 5న ఆదివారం ఉదయం 9 గంటలకు రేణిగుంటలో జాతా కొనసాగింపు ఉంటుంది. ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తిలో సభ ఉంటుంది. మధ్యాహ్నం 2 గంటలకు గూడూరు జంక్షన్‌లో బహిరంగసభ ఉంటుందని, అక్కడనుంచి బస్సు యాత్ర నెల్లూరు జిల్లా సర్వేపల్లికి చేరుకుంటుందని వివరించారు.

అధికారం కోసం వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిలు ఈ రాష్ట్రంలో కుర్చీల యాత్ర చేపడుతుంటే, సిపిఎం ప్రజా సమస్యలపై 'ప్రజారక్షణ' పేరుతో బస్సు యాత్ర చేపట్టిందని తిరుపతి, చిత్తూరు జిల్లాల సిపిఎం జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, వాడ గంగరాజు పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వైసిపి సమస్యలపై ప్రశ్నిస్తే నిర్బంధాలు, దౌర్జన్యాలు, కేసులు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజా రక్షణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నేతృత్వంలో మూడు యాత్రలను ప్రారంభించారని, కర్నూలు జిల్లా ఆదోని నుంచి వచ్చే బస్సు యాత్ర అన్నమయ్య జిల్లాలో పర్యటించి శనివారం ఉదయం 9 గంటలకు చిత్తూరు జిల్లా పలమనేరు శివారుల్లో ప్రవేశిస్తుంది. ఈ యాత్రలో ప్రజా సమస్యలు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ ఉంటుందని తెలిపారు. ప్రజలు విశేషంగా పాల్గొని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను బస్సు యాత్రలో వస్తున్న నాయకత్వానికి సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేయాలని కోరారు.

(ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో)

అధికార పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో ప్రకటించిన హామీలు, అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలోనూ పెండింగ్‌లో ఉన్న సమస్యలు.

చిత్తూరు జిల్లా ప్రధాన సమస్యలివే..


వాడ గంగరాజు

- పలమనేరు – బెంగుళూరు హైవేలో భారీ టెక్స్‌టైల్ పరిశ్రమలు నిర్మించి పదివేల మందికి ఉపాధి కల్పిస్తాం. జగన్మోహన్‌రెడ్డి పునాదిరాయి కూడా వేయలేదు.
- పట్టు పరిశ్రమను ఆదుకునేందుకు ప్రోత్సాహక రుణంగా 2 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారు. ఇప్పటికీ ప్రకటించలేదు.
- కుప్పం వరకూ హంద్రీనీవా కాల్వ పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి.
- జీడీనెల్లూరు, గంగవరం, చిత్తూరులలో పారిశ్రామికవాడలను నిర్మిస్తామని ఎపిఐఐసికి భూములు అప్పగించి నాలుగేళ్లవుతున్నా ఒక్క పరిశ్రమ రాలేదు. భూములు బీడుగానే ఉన్నాయి. గంగవరంలో ఒకట్రెండు మాత్రమే వచ్చాయి.
- చిత్తూరు జిల్లా కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు హామీగానే మిగిలిపోయింది.
- జిల్లాకు విభజన జరగడంతో ఇఎస్ఐ ఆస్పత్రి చిత్తూరులో లేదు. వంద పడకల ఆస్పత్రిని నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు.
- అధికారంలోకి వస్తానే చిత్తూరు విజయ డెయిరీని పున్ణప్రారంభిస్తామని చెప్పి 99 ఏళ్ల గుజరాత్‌కు చెందిన అమూల్‌కు కట్టబెట్టారు.
- బంగారుపాళ్యం మార్కెట్‌యార్డులో కోల్డ్‌స్టోరేజి ఏర్పాటు చేసి మామిడి, టమోటా రైతులను ఆదుకుంటామని చెప్పారు.
- వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా మొత్తం కరువు ఛాయలు కనిపిస్తున్నాయి. పశువుల మేత కరువయ్యింది. కేవలం మూడు మండలాలకే కరువు మండలాలుగా ప్రకటించారు. సమగ్ర సర్వే చేసి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి.

తిరుపతి జిల్లా హామీలు

వందవాసి నాగరాజు

- తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులు ఒక్కశాతం ఇస్తామని బోర్డు తీర్మానం చేసింది. బిజెపికి తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.
- దుగ్గరాజపట్నం పోర్టు అనుమతులు ఇవ్వకుండా పనులు ఆపేయడమే కాకుండా, కేంద్రం నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.
- మన్నవరాన్ని నిర్వీర్యం చేశారు. ప్రత్యక్షంగా ఆరువేలు, పరోక్షంగా 20వేలకు ఉపాధి నీటి మూటయ్యింది.
- టిటిడి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఫారెస్టు కార్మికులను తాము అధికారంలోకి వస్తానే రెగ్యులర్ చేస్తామని చెప్పి గాలికొదిలేశారు.
- తిరుపతి విద్య, వైద్యం అభివృద్ధికి, నగరాభివృద్ధికి బిజెపి అడుగడుగునా మోకాలడ్డుతోంది.
- జగనన్న ఇళ్లు 2 లక్షలు ఇస్తామని చెప్పినప్పటికీ ఒక్క కాలనీ నిర్మాణమైనా పూర్తయిన దాఖలా లేదు.
- ఎస్ఎస్ కెనాల్‌ను, తెలుగుగంగ, గాలేరు నగరిని గాలికొదిలేశారు.
- సిఆర్ఎస్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పి వేలాది మందికి ఉద్యోగాలిస్తామని కేంద్రం చెప్పింది. కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్‌కు తరలించుకుపోయేందుకు రంగం సిద్ధమయ్యింది.
- తిరుపతి జిల్లాలో వచ్చిన ప్రైవేట్ ఫ్యాక్టరీల్లో స్థానికులకు 70శాతం ఉపాధి కల్పిస్తామన్న ప్రభుత్వ జీవో అమలుకు నోచుకోలేదు.
- మరమగ్గం కార్మికులకు విద్యుత్ డ్యూటీ ఛార్జీలు ఎత్తివేస్తామని సిఎం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు.
- గూడూరు, నగరి, వెంకటగిరి ప్రాంతాల్లో విద్యుత్ బిల్లులు కట్టలేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారు.
- గూడూరులో నిమ్మకాయల మార్కెట్ ఉన్నా గిట్టుబాటు ధర లేదు.
- సిలికాన్ ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసి రైతులపై దౌర్జన్యం చేయడం పరిపాటయ్యింది.ప్రభుత్వమే సిలికాన్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.
- తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం పేరుకే. ఒక్క విమానమైనా అంతర్జాతీయంగా ఎగిరుంటే ఒట్టు.
- నడికుడి– శ్రీకాళహస్తి రైల్వేలైన్ నత్తనడకన నడుస్తోంది.
- తిరుపతి జిల్లాలో వర్షాభావంతో రైతులు పంటలు పండించుకోకుండా 'క్రాప్ హాలిడే' ప్రకటించారు. సమగ్ర సర్వే చేపట్టి కరువు మండలాలను ప్రకటించాలి.

12న తిరుమలలో దీపావళి ఆస్థానం : ఈవో

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈవో మాట్లాడుతూ, శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా వాహనసేవలతో పాటు మూల మూర్తి దర్శనం కల్పించినట్లు చెప్పారు. అదేవిధంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు కార్తీక బ్రహ్మోత్సవాలు 10 నుండి 18వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు విస్తత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నవంబరు 10న ధ్వజారోహణం, 14న గజ వాహనం, 15న స్వర్ణరథం, గరుడ వాహనం, 17న రథోత్సవం, 18న పంచమితీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరగనున్నాయి. పుష్పయాగం ప్రత్యేక కార్యక్రమంలో భక్తులు పాల్గొనేందుకు వీలుగా నవంబరు 4న శనివారం 1000 టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తాం. టికెట్ ధర రూ.700గా నిర్ణయించామన్నారు. 2024వ సంవత్సరం డెయిరీలు, క్యాలెండర్లు తిరుమల, తిరుపతిలోని అన్ని టీటీడీ పుస్తక విక్రయశాలల్లో అందుబాటులో ఉన్నాయి. 12న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం జరగనుంది. అక్టోబర్ నెలలో 21.75 లక్షల భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. రూ.108.65 కోట్ల కానుకలు హుండీ ద్వారా లభించాయి.

ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిశోర్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్‌విబిసి సిఈవో షణ్ముఖ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

భానుప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలకు ఖండన

పార్వేట మండపం, అలిపిరి పాదాల మండపం వద్ద గల విశ్రాంతి మండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి ఖండించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఈవో మీడియాతో మాట్లాడారు. పార్వేట మండపం స్థానంలో కళాఖండాలను యథాతథంగా ఏర్పాటు చేసి నూతన మండపాన్ని పునర్నిర్మించామని, ఇది అత్యంత సుందరంగా ఉందని ఈవో చెప్పారు. అయితే సదరు బిజెపి నేత పాత మండపమే బాగుందని వ్యాఖ్యానించడం బాధాకరమన్నారు. ఈ రెండు మండపాలు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా పరిధిలో లేవని, వీటి పునరుద్ధరణకు పురావస్తు శాఖ అనుమతులు అవసరం లేదని చెప్పారు.

డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో ధర్మారెడ్డి

తిరుమలకు చేరుకున్న వెంకయ్య నాయుడు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనార్థం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం విచ్చేసిన ఆయనకు టిటిడి ఈఓ ఏ. వి ధర్మారెడ్డి స్వాగతం పలికి బస ఏర్పాట్లను చేశారు. అనంతరం ఆయనతో పలు రాజకీయాల విషయాలను గంటపాటు చర్చించినట్టు సమాచారం.శనివారం ఉదయం ఆయన శ్రీవారి ని దర్శించు కుంటారని ఈఓ తెలిపారు.

రేపు రాష్ట్ర బీసి ఉద్యోగుల మహాసభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ నాయకులు వంకీపురం పవన్ పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీఈఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బట్టా భాస్కర్ ఆధ్వర్యంలో తిరుపతి నగర పరిధిలోని నరసింహ తీర్థం మార్గంలో గల ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహింపబడుతోందని, బీసీ ఉద్యోగులు అందరూ మంచి ఐక్యతతో కలసి ఈ ప్రథమ మహాసభను విజయవంతం చేయడానికి తరలి రావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వల్లూరు శ్రీనివాసులు, కాసుల సునీల్ దత్, ఇ.తులసీ రామ్ పాల్గొన్నారు.

అండర్ 14 తైక్వాండ్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్వి మెడికల్ కాలేజ్ ఆడిటోరియం నందు స్కూల్ గేమ్స్ అండర్ 14 తైక్వాండో బాలురు, బాలికల విభాగానికి శుక్రవారం సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్, స్కూల్ గర్ల్స్ సెక్రటరీ విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన శరీరము దఢంగా తయారు కావడమే కాకుండా మానసికంగానూ దఢంగా ఉంటారని, అదేవిధంగా డిఫెన్స్ చేసుకోవడానికి ఉపయోగపడుతుందని ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రైల్వే కోడూరు నందు జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్, గోపి నాయుడు, రూపేంద్ర రెడ్డి పాల్గొన్నారు.0

నేడు, రేపు ఓటరు నమోదు, సవరణకు అవకాశం : ఆర్డీవో

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ – 2024 మేరకు ఎన్నికల కమిషన్ గత మాసం తేది 27 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడం జరిగింది. ఈ మేరకు ఈనెల 4,5 తేదీల్లో శని,ఆది వారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి చంద్రగిరి నియోజక వర్గం పరిధిలో 395 పోలింగ్ కేంద్రాల్లో జాబితా అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి ఇ ఆర్ ఓ, తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా మేరకు ఓటర్లు 3,00,940 మంది, సర్వీస్ ఓటర్లు 410 వున్నారని ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు ప్రత్యేకంగా ఈ నెల 4,5 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు బి ఎల్ ఓ లు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటరు నమోదు , సవరణలకు, తొలగింపులకు సంబంధించిన ఫారమ్స్ 6, 6ఎ, 7, 8 అందుబాటులో ఉంటాయని తెలిపారు. నియోజకవర్గం లోని ఓటర్లు తప్పనిసరి జాబితా సరిచుసుకోవాలని, రానున్న జనవరి 2024 కు 18 సంవత్సరాల వయస్సు నిండిఉ న్నవారు తప్పనిసరి ఓటు నమోదు చేసుకోవాలని, యువ ఓటర్లు కీలకమని సూచించారు.

ఓటర్ల జాబితా లో పేర్లు సరిచూసుకునేందుకు, మార్పులు చేర్పులు చేసుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, ఈ నెల 4, 5 తేదీల్లో ప్రత్యేక క్యాంప్ నిర్వహించనున్నామని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గ ప్రజలు తమ యొక్క ఓటు ను జాబితాలో తెలుసుకోవడానికి మార్పులు చేసుకోవడానికి సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) 167–తిరుపతి నియోజక వర్గ పరిధి లో ఉన్న 267 పోలింగ్ కేంద్రాలలో శనివారం, ఆదివారం అందుబాటులో ఉంటారని తెలిపారు.18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కొరకు ఫారం–6 ను ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

ఎస్వీసీఈలో ఆర్చరీ పోటీల ఎంపికలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో జేఎన్టీయూ పరిధిలోని అంతర్ కళాశాలల ఆర్చరీ పోటీ ఎంపికలను శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి జేఎన్టీయూ స్పోర్ట్స్ సెక్రటరీ జాజిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, చిత్తూరు జిల్లా ఆర్చరీ కోచ్ ధనుంజయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతర్ కళాశాలల విద్యార్థులు కొందరు ఉత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారన్నారు. విద్యార్థులు ఇటువంటి అంతర్ కళాశాలల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు చెన్నయ్య, పార్వతి, విజయలక్ష్మి, మోహన్ బాబు తదతరులు పాల్గొన్నారు.

జక్కా వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - గూడూరు టౌన్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి జక్కా వెంకయ్య అని సీపీఎం పార్టీ సెంట్రల్ కార్యదర్శి జోగి శివకుమార్ పేర్కొన్నారు. జక్కా వెంకయ్య 93 వ జయంతి సందర్భంగా శుక్రవారం గూడూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సీనియర్ నాయకులు బుడతాటి చంద్రయ్య అధ్వర్యంలో జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోగి శివకుమార్ మాట్లాడుతూ పేదల కోసం ఏడు దశాబ్దాలు అలుపెరగని పోరాటాలు చేసిన యోధుడు అని కొనియాడారు. ఆయన తుది శ్వాస వరకు బడుగు , బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రమించారు అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు అధ్యక్షులు బి.వి.రమణయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి యస్.సురేష్, పామంజి మణి, కె.వి.పి.ఎస్ పట్టణ నాయకులు అడపాల ప్రసాద్ ,బాలరాజు పాల్గొన్నారు.

సిపిఎం నేత జక్కా వెంకయ్యకు ఘన నివాళి

ఆనంద టెక్స్ టైల్స్ రెడీమేడ్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి గాంధీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన టెక్స్ టైల్స్ షోరూంను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ సినీనటి కామ్నా జెత్మలానీ. ముఖ్య అతిథులుగామేయర్ డాక్టర్ శిరీష.. డిప్యూటీ మేయర్ భూముల అభినయ రెడ్డి .. కార్పొరేటర్ పొన్నాల చంద్ర హాజరై ఆనంద షోరూమును ప్రారంభించారు... ఈ సందర్భంగా ప్రముఖ సినీనటి కామ్నా జెత్మలానీ మాట్లాడుతూ ..శ్రీవారి పాదాల చెంత ఆధ్యాత్మిక నగరం నడిబొడ్డున అన్ని రకాల ఆకర్షణీయమైన అధునాతనమైన డిజైన్ల వస్త్రాలతో కూడిన షోరూమ్ ను ఏర్పాటు చేసి.. తిరుపతి జిల్లా ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు.. ఆనందలో అద్భుతమైన ఆకర్షనీయమైన వస్త్రాలు అన్ని రకాల వర్గాల వారికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు... వస్త్రాలయంలో పేరుగాంచిన ఆనంద టెక్స్ టైల్స్ ప్రారంభోత్సవానికి తాను హాజరవడం ఆనందదాయకమన్నారు... ఆనంద టెక్స్ టైల్స్ షోరూమ్ అధినేత లు ఇలయ వర్షన్.. సుధా దంపతులు మాట్లాడుతూ.. ఇప్పటికే చిత్తూరు పట్టణంలో సుదీర్ఘకాలంగా తమ షోరూమ్ ద్వారా సరసమైన ధరలతో ఆదునాతనమైన వస్త్రాలు అందిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నామని తెలిపారు... తిరుపతి జిల్లా ప్రజలకు సైతం తమ సేవలు అందుబాటులోకి తేవాల నే ఉద్దేశంతో తిరుపతి నగరంలో ఏర్పాటు చేశామన్నారు.... తమ షో రూమ్ లో చిన్న పిల్లల నుండి వద్దుల వరకు అందరు మెచ్చే ఆకర్షణీయమైన వస్త్రాలు సరసమైన ధరలలో లభిస్తాయని అన్నారు.... షోరూము ప్రారంభం తో పాటు దీపావళి పండుగను పురస్కరించుకుని కొనుగోలుదారులకు బంపర్ ఆఫర్లు కల్పిస్తున్నట్లు తెలిపారు... ప్రతి 1000 రూపాయల కొనుగోలుపై గిఫ్ట్ కూపన్లు అందించి దీపావళి రోజున లక్కీ డ్రిప్ ద్వారా విజేతలను ఎంపిక చేసి. విలువైన బహుమతులు అందజేస్తామన్నారు... ప్రథమ బహుమతిగా రెండు స్కూటీలు ...ద్వితీయ బహుమతిగా మూడు బంగారు రింగులు ...తతీయ బహుమతిగా ఐదు బంగారు నాణ్యాలు ...అందించనున్నట్లు తెలిపారు.. అలాగే 10 స్మార్ట్ టీవీలు... 20 స్మార్ట్ ఫోన్లు ..30 ప్రెజర్ కుక్కర్స్ .విజేతలకు అందించనున్నట్లు తెలిపారు... ఈ ఆఫర్ నవంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు... ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు... తమ అభిమాని నటితోసెల్ఫీలు దిగేందుకు మహిళలు అభిమానులు హెూరే త్తారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ మేనేజర్ గణేష్ పాల్గొన్నారు.

ఆనంద షోరూంలో సినీ నటి కామ్నా జెత్మలాని సందడి

మామండూరు 'జగనన్న స్మార్ట్ టౌన్ షిప్'లో ఈ- ఆన్ లైన్ డ్రా ద్వారా ప్లాట్లు కేటాయింపు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి జిల్లా చంద్రగిరి – బెంగుళూరు ఆరు లైన్ల జాతీయ రహదారికి సమీపంలో రూపుదిద్దుకున్న "జగనన్న టౌన్ షిప్"(ఎమ్ఐజి లే ఔట్)లో ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ సాగింది. శుక్రవారం తుడా కార్యాలయం వేదికగా వీసీ హరికష్ణ, ఇతర విభాగాధిపతుల సమక్షంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి సంస్థ ఇ- ఆన్ లైన్ డ్రా నిర్వహించారు. మొత్తం 90 ప్లాట్లకు 266 మంది దరఖాస్తు చేసుకున్నారని వీసీ పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులకు 9 ప్లాట్లు, పెన్షనర్లకు 5 ప్లాట్లు కేటాయింపు జరిగిందన్నారు. అలాగే జనరల్ కేటగిరీలో 76 మందికి కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సమాచారం ఆయా లబ్ధిదారులకు చరవాణికి సమాచారం వస్తుందని తెలిపారు. ఇ- ఆన్ లైన్ డ్రా ద్వారా ఎంపిక కాబడ్డ లబ్ధిదారులు 30 రోజుల్లో ప్లాట్ కు చెల్లించాల్సిన మొత్తం ధర చెల్లించినట్లైతే నిబంధనల మేరకు 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్లాట్ ఎంపిక కాని వారికి దరఖాస్తు కు చెల్లించిన 10 శాతం మొత్తం నెల రోజుల్లో వారివారి అకౌంట్ లకు జమ కాబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు తుడా కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో తుడా ప్రణాళిక విభాగం అధికారి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

తెలుగు భాష, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలి

- వీసీ ఆచార్య డి భారతి

వందే విశ్వమాతరం గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విసి డి భారతి

ప్రజాశక్తి - క్యాంపస్ : తెలుగు భాష, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కళారూపాలు, సంగీతం, నాట్యం, గానం, వాగ్గేయ, కథాకళి సంపదలు ప్రపంచ వ్యాప్తంగా విశ్వవ్యాప్తం చేయాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి భారతి పిలుపు నిచ్చారు. తెలుగు వ్యక్తి చిగురుమళ్ళ శ్రీనివాస్ 'వందే విశ్వమాతరం' పేరుతో 100 దేశాల సందర్శనకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వెలుగులు విరజిమ్ముతూ, తెలుగు సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ, విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి రక్షణ, మానవీయ విలువలు వంటి గొప్ప లక్ష్యాలతో చిగురుమళ్ళ శ్రీనివాస్' వందే విశ్వమాతరం' పేరుతో 100 దేశాలలో శాంతి, సద్భావనా యాత్రకు శ్రీకారం చుట్టారు. వీరు 100 శతకాలు రాశారు. నవంబర్ 9 వ తేదీ ఆఫ్రికా ఖండంలోని బోట్స్ వానా దేశంలో ఈ అపూర్వ యాత్ర ప్రారంభమ వుతుందన్నారు. ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు నిరంజన్ శృంగరపు, తానా పూర్వ అధ్యక్షులు, వందే విశ్వమాతరం చైర్మన్ జయశేఖర్ తాళ్ళూరి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినంద నీయమన్నారు. 2016 నుంచి శ్రీ పద్మావతి మహిళా విశ్వావిద్యాలయంలోని సంగీత విభాగానికి, అమెరికాలోని తానాతో సత్సంబంధాలు ఉండటం వల్ల విసి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజని, ఇంటర్నేషనల్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య మధుజ్యోతి, డా. సుభాషిణి, డా. యువశ్రీ కలిసి ఈ కార్యక్రమ గోడపత్రికను విడుదల చేసి శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు.

చెకుముకి సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ : మండలం విద్యా వనరుల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్సు సంబరాలు 2023 గోడపత్రికలను ఎంఈఓ తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం శుక్రవారం ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక కన్వీనర్ వేణుగోపాల్ మాట్లా డుతూ ఈ చెకుముకి సైన్సు సైన్స్ పరీక్షలు పాఠశాల స్థాయిలో నవంబర్ 10వ తేదీ, మండల స్థాయిలో నవంబర్ 30వ తేదీ, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17వ తేదీ, రాష్ట్రస్థాయి పరీక్షలు 2024 జనవరి 27, 28వ తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక పుత్తూరు మండల యూనిట్ సభ్యులు విజయ నాగు, శ్రీనివాసరాజు , భాస్కర్, మునిరత్నం సురేష్, పవన్ కుమార్, తిరుపాల్ రాజు, యమ్ బాబు, లోకనాథం రెడ్డి పాల్గొన్నారు.

చెకుముకి వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంఇవోలు

టీటీ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కత్తి రాజేశ్వరి శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు గుంటూరు జిల్లా తాడికొండ మండలం కనలేరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ విద్యార్థుల శ్రీకాళహస్తి నుంచి బయలుదేరి పీడీ మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వెళ్లారన్నారు. ఈ పోటీలు మూడు రోజులు ఉంటాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు వెంకట ముని, ఇందిరమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి: ఆర్‌డిఓ

ప్రజాశక్తి - గూడూరు రూరల్: ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 మేరకు ఎన్నికల కమిషన్ గత నెల 27 న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించిందని ఈ మేరకు ఈ నెల 4,5 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వ హి స్తామని ఆర్‌డిఓ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. నియోజక వర్గం పరిధిలో 294 పోలింగ్ కేంద్రాల్లో జాబితా అందుబాటులో ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రత్యేక ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకోవాలి: తహశీల్దారు

ప్రజాశక్తి - ఓజిలి: ప్రత్యేక ఓటరు నమోదును ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ఏ శివరామ సుబ్బయ్య తెలిపారు. మండలంలోని 39 పోలింగ్ బూత్‌లో రెండు రోజులు పాటు ఓటర్ల ప్రత్యేక నమోదు చేయనున్నట్లు జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఫారం 6, 7,8 మార్పులు చేర్పులు , తొలగింపులు, ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రంకు బదిలీ కోసం దరఖాస్తు చేసు కోవాలనుకున్న వారు ఈ ప్రత్యేక ఓటర్ల నమోదును సద్వినియోగం చేసు కోవాలన్నారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తన ఓటును పరిశీలించుకోవాలని జాబితా పరిశీలన తర్వాత ఏమైనా తప్పులుంటే నిర్ణీత ఫారాల్లో సవరణలు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. శనివారం నుండి అన్ని పోలింగ్ బూత్‌లను తహశీల్దారు ఏ.శివరామసుబ్బయ్య సందర్శిస్తున్నట్లు తెలిపారు.

పోతుగుంట ఇంటికి మాజీ ప్రధాని కోడలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : జెడిఎస్ అధినేత, మాజీ ప్రధాని దేవేగౌడ కోడలు డాక్టర్.సౌమ్య దేవెగౌడ శుక్రవారం టిడిపి సీనియర్ నేత, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట గురవయ్య నాయుడు కుమారుడు డాక్టర్.పోతుగుంట రాజేష్ నాయుడు వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు దంపతులు సౌమ్య దేవెగౌడ కు ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు, కలంకారీ వస్త్రాలు బహూకరించారు. ప్రముఖ డాక్టర్ గా, వ్యాపారవేత్తగా బెంగళూరులో సిరపడ్డ రాజేష్ నాయుడు దంపతులను కూడా ఎదగాలని ప్రధాని కోడలు సౌమ్య ఆకాంక్షించారు. డాక్టర్.రాజేష్ సతీమణి చైతన్య ఆది శేషులు పాల్గొన్నారు.

ఆలయ కుంభాభిషేకంలో పవిత్రారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఉడమలపాడు పంచాయతీ సెగలంమిట్టలో నూతనంగా నిర్మించిన గణపతిస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన కుంభాభిషేక వేడుకల్లో వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కుంభాభిషేక కార్యక్రమానికి బియ్యపు పవిత్ర రూ.10వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మనోహర్, రమేష్, చిరంజీవి, వెంకట్రామన్, మణి, రామారావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఎథిక్స్ కమిటీ చైర్మన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం శాసనమండలి సభ్యులు, ఎథిక్స్ కమిటీ చైర్మన్ ముదునూరు హనుమంతరావు కమిటీ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు నివాళి

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని చోడవరం పంచాయతీ సిద్ధిగుంట దళితవాడకు చెందిన రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆ పార్టీ నాయకులు బొజ్జల రిషితారెడ్డి నివాళులు అర్పించారు. రామచంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు పాల్గొన్నారు. కాగా టిడిపి నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు చరవాణి ద్వారా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, చంద్రమ్మ, మల్లేశ్వరి, నాయకులు చంద్రారెడ్డి, వెంకటయ్య, సురేంద్ర యాదవ్, మునిరాజా యాదవ్, తాతయ్య, జనార్దన్ నారాయణమ్మ, రమేష్, పెంచలయ్య, చెంగయ్య పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుతాం'కు విశేష స్పందన

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లులో శుక్రవారం నిర్వహించిన 'జగనన్నకు చెపుతాం'కు మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి తిరుపతి కలెక్టరు, ఆర్డీఓ, డీఈఓ తదితర జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు సిబ్బంది హాజరయ్యారు. ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖలను పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూకు సంబంధించి 39, ఎండోమెంట్ 1, నీటిపారుదల శాఖ 2, చిన్నగొట్టిగల్లు పంచాయతీనుంచి 1 అర్జీ వచ్చాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రధానంగా అందాయి. పరిష్కార గడువు లోపు ఎన్ని సమస్యలు పరిష్కారమవుతాయో వేచి చూడాలి.

జగన్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అధోగతి: టిడిపి

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -చిట్టమూరు: జగన్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి అధోగతి పాలయిందని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి, మహా జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు యల్లసిరి నాగార్జున పేర్కొన్నారు. టిడిపి మండల అధ్యక్షులు గనపర్తి కిషోర్ నాయుడు, యూనిట్ ఇన్‌చార్జి కస్తూరయ్య సూచనల మేరకు ఈశ్వర వాక స్థానిక కాలనీలో టీడీపీ 'భవిష్యత్తుకు గ్యారెంటీ –ఇది బాబు గ్యారెంటీ'ని శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా యల్లసిరి నాగార్జున మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో వైసీపీ ప్రభుత్వానికి భయం పట్టుకుందన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాలు చేశారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్ను, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన కార్య కర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలయ్య, భూపయ్య, రంగయ్య, శ్రీను, మహేంద్ర, సునీల్, కుటుంబ సాధికార సారథి జనార్ధన్ పాల్గొన్నారు.

ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ఎగ్జామ్ పరిశీలన

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక మండల విద్యా శాఖాధికారి దారా మస్తానయ్య ఆధ్వర్యంలో స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్ మెంటు సర్వే ఎగ్జామ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా శు క్రవారం కోట మండలంలో 41 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఈఏఎస్ పరీక్షలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో కోట లోని శ్రీ చైతన్య స్కూలులో పరీక్షల సరళిని పరిశీలించారు. అనంతరం ఎంఇవో మాట్లాడుతూ అన్నీ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు సక్రమంగా జరిగేలా ఏర్పాటు చేశారని తెలిపారు.

ఎస్ఈఏఎస్ పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఇవో మస్తానయ్య

విద్యార్థుల ఉపకార వేతనాలపై తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షెడ్యూలు కులాల విద్యార్థులకు ఇచ్చిన ఉపకార వేతనాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రియంక తోమర్, సౌరభ్ రంజన్, సత్యవేడు సాంఘి సంక్షేమశాఖ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీకృష్ణ పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న షెడ్యూలు కులాల విద్యార్థుల ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు అందిస్తున్న తీరు, నిధుల నిర్వహణ, ఉపకార వేతనాల విషయంలో పారదర్శకత, నిబద్ధత తదితర విషయాలను పరిశీలించి కళాశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హత గల ప్రతి విద్యార్థికీ స్కాలర్‌షిప్‌ను అందించేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాసులురెడ్డి సుజన, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్ సేవా సమితితో విస్తృత సేవలు

నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డిని కలిసిన జగనన్న సేవాసమితి ఫౌండర్ ఊటుకూరు మహేందర్‌రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైయస్సార్ జగనన్న సేవా సమితి పేరుతో గూడూరు పట్టణంలోని పేద ప్రజలకు విస్తృత సేవలు చేయనున్నట్లు ఈ సేవా కార్యక్రమాల్లో వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి భాగస్వాములు కావాలని వెంకటగిరి లో జగనన్న సేవాసమితి ఫౌండర్ అధ్యక్షులు ఊటుకూరు మహేందర్ రెడ్డి శు క్రవారం రామ్ కుమార్ రెడ్డిని కలిసి కోరారు. ఈ సందర్భంగా మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ జగనన్న పేరుతో పేద ప్రజలకు ఎనలేని సేవలు అందించేందుకు జగనన్న సేవాసమితి ఏర్పాటు చేశారని తద్వారా గూడూరు పట్టణంలో మండల ప్రాంతాలలో పేద ప్రజలను గుర్తించేందుకు ఒక బృందంగా ఏర్పడి వారికి సేవలు అందించేందుకు త్వరలో జగనన్న సేవా సమితి పేరుతో ముందుకు రానున్నామని మహేందర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని కలిశామని ఆయన సానుకూలంగా స్పందించి జగనన్న పేరుతో చేస్తున్న ఈ కార్యానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలపడం సంతోషకరమన్నారు. త్వరలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కూడా కలిసి తన సేవా సమితి గురించి పూర్తిగా వివరిస్తామని ఆయన సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో జగనన్న సేవా సమితికి అవసరమని కోరుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తల పెంచల రావు, పెంచలరాజు, వెంకయ్య, ఉలిచి రఘురామ రాజు, రవీంద్ర రెడ్డి, ధనుంజయ రెడ్డి, నిఖిల్ సాయి, రాజశేఖర్, తిరుపాలయ్య, మహేష్, చరణ్ అవినాష్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై మద్యం కేసు నమోదుపై నిరసన

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : చంద్రబాబుపై మద్యం పేరుతో తప్పుడు కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ చిత్తూరు జిల్లా కార్యాలయం వద్ద టిడిపి నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబుపై మద్యం పేరుతో తప్పుడు కేసు నమోదు చేయడం తగదన్నారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రపంచంలో ఎక్కడా దొరకని బ్రాండ్లను తీసుకొచ్చి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాలను దెబ్బతీశారన్నారు. దాదాపు 30 వేల మంది ప్రాణాలు తీసి మహిళల మాంగళ్యాలు తెంచారని, మద్యం ద్వారా నాలుగేళ్లలో రూ.లక్ష కోట్లు జేబులో వేసుకున్నారని విమర్శించారు. మద్య నిషేధం హామీని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. చిన్న పాన్ షాపులో కూడా డిజిటల్ పేమెంట్స్ ఉన్నా.. మద్యం షాపుల్లో 'క్యాష్ అండ్ క్యారీ' విధానంతో దోచుకుంటున్నారు. ఇలాంటి జగన్ రెడ్డి గతంలో కుంభకోణం జరిగిపోయింది అంటూ కేసు పెట్టడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబుపైనే కాకుండా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నాడన్న కక్షతో మాజీ మంత్రి కొల్లు రవీంద్రపై కేసు నమోదు చేశారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి జిల్లా బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి

రాష్ట్రంలో బీసీలను అణచివేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని బీసీలు ఏకమయ్యారని, బీసీల జోలికొస్తే వారి సత్తా ఏంటో వచ్చే ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదలియార్ సాధికార కమిటీ అధ్యక్షులు త్యాగరాజన్, చిత్తూరు పార్లమెంట్ యాదవ్ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, చిత్తూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, పూతలపట్టు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, పలమనేరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి : బొజ్జల రిషితారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పేర్కొన్నారు. 'బాబుతో నేను'... 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తాము పడుతున్న బాధలు గురించి ప్రజలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ తమ మామ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో శ్రీకాళహస్తి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం కనిపిస్తున్న అభివృద్ధి మొత్తం తమ మామ హయాంలోనిదే అని ఆమె చెప్పారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతి భద్రతలకు ఏనాడూ విఘాతం కలగలేదన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కనీస హక్కుల కోసం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలపై పోలీసులు తప్పుడు కేసులు బనాయిస్తు న్నారని రిషితారెడ్డి వాపో యారు. ఇందు లో భాగంగానే తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డితో

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రిషితారెడ్డి

పాటు పలువురు టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిం చారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై జగన్ సర్కారు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. ప్రజలు ఇది గమనించి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అండగా నిలవాలని రిషితారెడ్డి కోరారు. శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, టీడీపీ నేతలు షాకీర్ అలీ, ప్రకాశ్ నాయుడు, అస్మత్, రేణుకమ్మ, మునిరాజా యాదవ్, రామచంద్రయ్య, ఎంఎస్ రెడ్డి, గుర్రప్పశెట్టి, జగదీశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్లు అనిత, సుప్రజ పాల్గొన్నారు.

రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులుగా ప్రసాదు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉమ్మడి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడిగా సిద్ధులు గారి ప్రసాదు నియమితులయ్యారు. రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావు మచిలీపట్నంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం ప్రసాద్ కు నియామక పత్రం అందించారు. వంగవీటి మోహనరంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా, కుల మతాలకు అతీతం గా, అందరినీ కలుపుకుని రాధా రంగా మిత్ర మండలిని బలోపేతం చేస్తానని ప్రసాద్ తెలిపారు.

మొక్కల మనుగడతోనే మానసిక, శారీరక ఆరోగ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : మొక్కల మనుగడతోనే మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ సుజాత పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి, జాతీయ ఔషధ మొక్కల బోర్డ్ మంజూరు చేసిన 'ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ మెడిసినల్ గార్డెన్ ఇన్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం' ప్రాజెక్టులో భాగంగా ఆయుర్వేద ఫర్ ఒన్ హెల్త్ అనే నినాదంతో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా బక్కిరెడ్డి కాలనీ, తిరుపతి రూరల్ లో ఏర్పాటు చేసిన అవగాహనలో ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ సుజాత మాట్లాడుతూ మానవ జీవితాన్ని, ఆరోగ్యాన్ని నిలబెట్టడంలో మొక్కలు కీలకపాత్ర పోషిస్తా యన్నారు. మనుగడకు అవసరమైన వనరులను అందించడం నుండి పర్యావరణ సమతుల్యత , మానవ శ్రేయస్సు వరకు ఇవి ఎంతగానో దోహద పడుతాయని, దైనందిన జీవితంలో ఎదురయ్యే అనేక రకాల జబ్బుల నివారణకు అవసరమయ్యే ఎన్నో రకాల ఔషధ గుణాలు ఈ మొక్కలు కలిగి ఉంటాయన్నారు. ఆయుర్వేదంలో పేర్కొన్నా అనేక రకాల ఔషధ మొక్కలు మన గ్రామాల్లో లభిస్తాయని, మనం ఈ ఔషధ గుణాలను గుర్తించక , ఆరోగ్య సంరక్షణ పరిస్థితిని దుర్భరం చేసుకుంటున్నామని

ఆవేదన వ్యక్తం చేశారు. మన ఋషులు, మునులు, సంస్కృతి మన కందించిన ఈ అపురూపమైన విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ఎన్ఎంపీబీ సహకారంతో శుక్రవారం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రత్యేక సందర్భాలలో, అనవసరమైన ఆర్భాటాలకు వెళ్లక, బంధు మిత్రులకు మొక్కను బహూకరించి పర్యావరణ పరిరక్షణకు మానవ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్ట్ కో ఇన్వెస్టిగేటర్స్ ప్రొఫెసర్ విజయకుమారి, డా.సువర్ణ లత, డా.శాంతిశ్రీ, అనేక రకాల మొక్కల ఔషధ గుణాలను, ఉపయోగాలు వివరించారు. ఈ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ అండ్ బయోసైన్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది (ప్రొఫెసర్ సావిత్రి, డా. శోభా రాణి, డా. శ్వేత ప్రియ, అరుణ, సుమారు 30 మంది స్థానికులు పాల్గొన్నారు.

మా హయాంలోనే గూడూరు అభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు రూరల్: ఏ వార్డుకి వెళ్లినా సిమెంట్ రోడ్లు కనిపిస్తాయని అది టిడిపి హయాంలో జరిగిందేనని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తాను మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా గూడూరు పట్టణ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. సుమారు 250 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలు నిర్మిస్తే ఇప్పటి వరకు లబ్ధిదారులకు వాటిని అందించలేదన్నారు. రైతు బజార్లు టిడిపి హయాంలో ప్రారంభ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

మయ్యాయని తాను మున్సిపల్ చైర్మన్‌గా గూడూరు పట్టణంలో రైతు బజార్ ప్రారం భించా మని పేర్కొన్నారు. ఇలా అన్ని ప్రాంతాల్లో తాను చేసిన అభివృద్ధిని వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, చెంచురామయ్య, వాటంబేటి శివకుమార్ పాల్గొన్నారు.

డేటా అనలిటిక్స్, డేటా ఇంజినీరింగ్‌లో కెరీర్‌లు, అవకాశాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డేటా అనలిటిక్స్, డేటా ఇంజనీరింగ్‌లో ఉన్నత విద్యలో విదేశీ అవకాశాలు పై అవగాహన సదస్సును రూసా డైరెక్టర్ ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ వియు సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఓయండి హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కోర్సుల్లో విద్యార్థులను ప్రోత్సహించి దేశానికి మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు విశ్వవిద్యాలయం ఎలా కృషి చేస్తుందో వివరించారు. డేటా సైన్స్ సవాళ్లను విద్యార్థులకు స్పష్టంగా వివరించడంతో పాటు, విద్యార్థులు తమ భవిష్యత్ ప్రయత్నాలకు ముఖ్యమైన ఈ రకమైన ఉపన్యాసాలకు హాజరుకావాలని కోరారు. ఇటువంటి ఉపన్యాసాలు ఏర్పాటు చేసినందుకు, వక్తలందరినీ సమన్వయం చేసినందుకు రిసెర్చ్ డీన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇతర అతిథులు డేటా సైన్స్ పురోగతి, దాని సంబంధిత అప్లికేషన్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. క్వాజ్మా వ్యవస్థాపకుడు గోవింద్ బాలు మాట్లాడుతూ కస్టమర్ సెంట్రిక్ అనలిటిక్స్ ఉత్పత్తులు , అన్ని పరిమాణ వ్యాపార అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో గోవింద్ క్వాజ్మాని ప్రారంభించాఅన్నారు. వ్యాపార ఫలితాలను ఆప్టిమైజ్ చేయడానికి , వ్యాపారాలను పోటీతత్వ ప్రయోజనం కోసం నడిపించడానికి వ్యాపార

సంబంధిత డేటా విశ్లేషణాత్మక వ్యూహాలను అమలు చేయడంలో అతను 25 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవాన్ని కలిగి ఉన్నాడు. అతను డేటా అనలిటిక్స్‌లో గుర్తింపు పొందిన ఆలోచనా నాయకుడు ఎ.ఐ. వివిధ పరిశ్రమలలో డిజిటల్ పరివర్తనను నడపడానికి ఎంటర్‌ప్రైజెస్ కోసం స్కేల్‌లో ఉత్పత్తులు, అప్లికేషన్‌లు. బాలు యుఎస్ నుండి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్, కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్, యనివర్సిటీ నుంచి గణితం, స్టాటిస్టిక్స్‌లో బ్యాచిలర్‌ని కలిగి ఉన్నారు. కొత్త కోర్సు ప్రారంభానికి సంబంధించి సెమినార్ నిర్వహిస్తున్నారు. ఎస్వి విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ విభాగం, నూతన విద్యా విధానానికి అనుగుణంగా, విద్యార్థులను సరికొత్త సాంకేతిక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి, ప్రముఖ ప్రొవైడర్ అయిన ఎక్స్‌ప్లూయన్స్ ఇంక్, ఎస్‌ఎతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. తాజా టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌లో డేటా, అనలిటిక్స్ సేవలు. కలిసి, వారు అత్యాధునిక పరిశ్రమ-అకాడెమియా సినర్జిజ్ ప్రోగ్రామ్ మాస్టర్స్ ఇన్ డేటా సైన్స్‌ను అందిస్తారు. ఈ ప్రోగ్రామ్ ఆన్ క్యాంపస్, ఆఫ్ క్యాంపస్ ఇంటరాక్టివ్ లైవ్ మోడ్‌లు రెండింటిలోనూ అందుబాటులో ఉంది. ఇంప్ల్యూయన్స్ ఇంక్, డొమైన్ ప్రాంతాల నుండి ఇంటెన్సివ్ హ్యాండ్-ఆన్ ప్రాజెక్ట్‌లతో పాటు. ప్రస్తుతం 2023-24 ఇన్‌టేక్ కోసం అడ్మిషన్‌లు తెరవబడి ఉన్నాయి. గ్రాడ్యుయేట్ (బిఎస్‌సి, బిబిఏ, పోస్ట్ గ్రాడ్యుయేట్ (ఎంఎస్‌సి, ఎంబిఏ) ప్లస్ ఇంజినీరింగు విద్యార్థులు ఇద్దరూ ఈ ప్రోగ్రామ్‌కు అర్హులు. అర్హత గల అభ్యర్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్‌వి యూనివర్సిటీ.ఇడియు.ఇన్-డేటా- సైన్స్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. విచారణల కోసం 7396866627, 7396866628ని సంప్రదించాలని, లేదా ఆసక్తి గల అభ్యర్థులు దూరవిద్యా కేంద్రం భవనం, ఎస్వి యూనివర్సిటీ, తిరుపతి-517502 పక్కన ఉన్న డేటా సైన్స్ ఎడ్యుకేషన్ క్యాంపస్ సెంటర్‌కు వెళ్లవచ్చు. ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు మాట్లాడుతూ అవకాశాలు, కొత్త అడ్వాన్స్‌డ్‌ను అమలు చేయడంలో కొత్త విద్యా విధానం గురించి కూడా పేర్కొన్నారు. విద్యార్థులు తమ డిగ్రీలో ఎలక్టివ్ సబ్జెక్ట్‌గా నమోదు చేసుకోవలసిన కోర్సులు స్థూలంగా వివరించారు. ఉన్నత విద్యాసంస్థలు అభివృద్ధి అవకాశాలను ఎలా నిర్మిస్తాయి అనే దాని గురించి విద్యార్థులు మంచి ఉద్యోగం, వృత్తి అవకాశాలను పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్వీఎస్. సత్యనారాయణ, ప్రొఫెసర్ హుమారా ఖానం, రూసా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

మేకల చంద్ర శేఖర్, S/o మేకల గోపిచంద్ నేను తేది. 27.10.2023 న 11.30గం॥ని లకు షేర్ ఆటో గూడురుకి వెళ్ళుచుండగా డాక్యుమెంట్ నెం. 628/2007, 27.10.2023 గూడూరులో పోయినది. దొరికిన యెడలా అందించగలరు.

మా సెల్ నెం. 9603570126
అడ్రెస్. ఎం. చంద్రశేఖర్
తండ్రి ఎం.గోపిచంద్
ఉడతావారి పాళెం, చిల్లకూరు మండలం.

మహారాజరాజశ్రీ గౌరవనీయులైన శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.P. No. 1 of 2023

Between:
యం. మునిక్రిష్ణయ్య, S/o సేతురాములు శెట్టి, డోర్ నెం. 23 పెరుమాల్ కోయిల్ వీధి, చిన్న పుల్లియూర్, తీరువళ్ళూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం .... పిటిషనర్

మరియు

Nil .....రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయంట్ యం.మునిక్రిష్ణయ్య, S/o సేతురాములు శెట్టి, డోర్ నెం. 23 పెరుమాల్ కోయిల్ వీధి, చిన్న పుల్లియూర్, తీరువళ్ళూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం తెలియజేయడం ఏమనగా అతను లేట్ యం.మోహనాంగ శెట్టి అనే మోహన్ శెట్టి S/o చెంగల్ రాయ శెట్టీ తనకు పెద్ద నాన్న అని ఆయన భార్య లేట్ పరమేశ్వరమ్మ తనకు పెద్దమ్మ అవుతారు. వీరికి సంతతి లేదు. నా క్లయింటే వారి ఇరువురిని బాగుగా చూసుకొని వారి మరణాంతరం జరపవలసిన కర్మక్రతువులు జరిపించినారు.వారు జీవిత కాలంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు దాసుకుప్పం బ్రాంచిలో ఫిక్సిడ్ డిపాజిట్ లు 15-06-2020న రూ. 2,00,000/- లకు (TDR No. 210931), సప్తగిరి గ్రామీణ బ్యాంకు సత్యవేడు బ్రాంచ్ నందు27-07-2020న రూ. 1,00,000. (TDR No. 224849) మరియు 26-08-2020 రూ. 1,00,000లకు (TDR No. 224867) ఫిక్సడ్ డిపాజిట్ రూపంలో యం.మోహనాంగ శెట్టి పేరుమీద వున్నవి. అదేవిధంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు దాసుకుప్పం బ్రాంచిలో 6-10-2020న రూ. 1,00,000/- (TDR No. 211026) ఫిక్సడ్ డిపాజిట్ రూపంలో పరమేశ్వరమ్మ పేరుతో వున్నది. వీరికి వారసులుగా నా క్లయంటును గుర్తిస్తూ 14-06-2021 సత్యవేడు తహశీల్దారు వారు Family Member Certificate ఇచ్చియున్నారు. ఇందునుసరించి నా క్లయంట్ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో వారసత్వపు సర్టిఫికేట్ కొరకు S.O.P No. 1/23 గా నమోదై వున్నది. సదరు వారసత్వపు సర్టిఫికెట్ నా క్లయింట్ పొందుటకు ఎవరికైన అభ్యంతరములు వున్నచో 21-11-2023 ఉదయం 10.30 ని. సదరు కోర్టులో హాజరై సరైన సాక్ష్యాదార పత్రములు చూపుతూ అభ్యంతరములు తెలుపుకోవచ్చును. అట్లు లేని ఎడల పై కేసు పరోక్షముగా తీర్మానించబడును. (కోర్టు ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
జి. రాజేశ్వరరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది, శ్రీకాళహస్తి.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 36 / 2010

యన్. లక్ష్మమ్మ (Died) వగైరాలు ....వాదులు
Vs
టి. మునిక్రిష్ణయ్య (Died) వగైరాలు ....ప్రతివాదులు

ప్రతివాదులు 18 & 22 గార్లకు పత్రిక ద్వారా సమన్లు

D.No.18 పుష్పాల వెంకటేశ్వర్లు, S/o శ్రీరాములు, డోర్ నెం. 13/8/540, తాత నగర్, తిరుపతి టవున్, తిరుపతి జిల్లా.
D.No.22 చిన్నకొండ అమ్మణ్ణమ్మ, W/o. చెంచు రెడ్డి, డోర్ నెం. 16/719, శ్రీరాంనగర్ కాలని, శ్రీకాళహస్తి టవున్, తిరుపతి జిల్లా.

పై కనిన వాదులు దావా షెడ్యూలు ఆస్తిలో భాగపరిష్కారపు దావా వేసియున్నారు. సదరు దావా 16-11-2023న వాయిదా ఉన్నది.కావున పై కనిన ప్రతివాదులు (18)మరియు (22) వాయిదా రోజు ఉదయం 10.00గం॥లకు హాజరై తమ అభ్యంతరములను నేరుగా కాని, అడ్వకేటు ద్వారా కాని ఇవ్వవలెను. లేనిచో దావా మీ పరోక్షమున తీర్మానించబడును. ఇట్లు,

కె. ఉదయనాథ్, బి.ఎ.,బి.ఎల్.,
వాది పరం న్యాయవాది, శ్రీకాళహస్తి.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.437 of 2022
I.A.No.88 of 2021
O.S.No.06 of 2020

Between:
Smt Y.Usha Rani ...Petitioner/Plaintiff
And:
Smt Santhamma ...Respondent/Defendant

NOTICE TO THE RESPONDENTS

To
R4.G.VENU REDDY
S/o Late G.Nadhamuni Reddy,
Door No.12-4-369,
Bandla Veedhi, Tirupati Town
Chittoor District-AP 517501

Sir, While the pending disposal of the above suit,sole defendant namely Smt Santhamma died on 07-08-2021 leaving behind him,you and others as his legal representatives and you have succeeded to his entire estate and the petitioner filed a petition to implead your selfs as 4th defendant in the above suit and if you have got any objections you may appear before the court on **01-12-2023 at 10-30 a.m** either in person or through an advocate, the matter will be decided exparte

Sd/-V.RAMANARAYANA REDDY
Advocate for the Plaintiff
Chittoor, Date.01-11-2023

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.436 of 2022
I.A.No.88 of 2021
O.S.No.06 of 2020

Between:
Smt Y.Usha Rani ...Petitioner/Plaintiff
And:
Smt Santhamma ...Respondent/Defendant

NOTICE TO THE RESPONDENTS

To
R4.G.VENU REDDY
S/o Late G.Nadhamuni Reddy,
Door No.12-4-369,
Bandla Veedhi, Tirupati Town
Chittoor District-AP 517501

Sir, While the pending disposal of the above suit,sole defendant namely Smt Santhamma died on 07-08-2021 leaving behind him,you and others as his legal representatives and you have succeeded to his entire estate and the petitioner filed a petition to implead your selfs as 4th defendant in the above suit and if you have got any objections you may appear before the court on **01-12-2023 at 10-30 a.m** either in person or through an advocate, the matter will be decided exparte

Sd/-V.RAMANARAYANA REDDY
Advocate for the Plaintiff
Chittoor, Date. 01-11-2023